నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
గురువారం
4 సెప్టెంబర్ 2025

# భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌కు స్వాగతం పలికిన దెందులూరు భాజపా నాయకులు కార్యకర్తలు



**దెందులూరు సెప్టెంబర్ 3 నవభూమి :** బీజేపీ వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకం దూరంగా ఉంటుందని అన్ని రకాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యమని భారతీయ జనతా పార్టీ లక్ష్యమని కుటుంబమే పరివారిగా పనిచేసే పార్టీలు తాత్కాలికమే...వారసత్వ పార్టీలను బీజేపీ స్వాగతించదని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్నారు. బుధవారం ఏలూరులో నిర్వహించిన భాజపా పాదయాత్ర కార్యక్రమానికి దెందులూరు నియోజకవర్గం నుండి దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ, దెందులూరు మండల అధ్యక్షులు చీకటి లక్ష్మీప్రసన్న ప్రభు చౌదరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర అధ్యక్షుడు మాధవకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏలూరు పాదయాత్రలో మాధవ్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడిన బి ఆర్ ఎస్ కల్వకుంట్ల అస్తిత్వంగా మారింది..తెలంగాణలో బీఆర్ఎస్ పూర్తిగా దగాకోరు పార్టీగా మారింది.తెలంగాణను పూర్తిగా దోసుకున్న బీఆర్ఎస్ ఆ పార్టీకి చెందిన కవితను సస్పెండ్ చేసింది తెలంగాణలో దోచుకున్న డబ్బు పంపకాల విషయంలో కుటుంబంలో తగాదాలు ఏర్పడ్డాయి లిక్కర్ స్కాం కేసు విషయంలో నన్ను ఎందుకు ఇరికించారని ప్రశ్నించినందుకే కవితని సస్పెండ్ చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్లోనూ భాజపా బలోపేతానికి పూర్తిస్థాయిలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. వందలాదిమంది భాజపా నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు దెందులూరు మండలం తో పాటు నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## షేక్ ఖాసింబి పార్థివ దేహానికి నివాళులు



**పుల్లలచెరువు-నవభూమి:** పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామ. నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ కాసిం పేరా భార్య అయినా షేక్ ఖాసింబి పార్థివ దేహానికి. తెలుగుదేశం పార్టీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి ఎంపీపీ కందుల వెంకటయ్య ఐటివరం పొట్ల గోవిందు గద్దె వెంకటేశ్వర్లు శతకోడు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆర్. హరిబాబు వేముల నాగేశ్వరరావు బాణాల పిచ్చయ్య అన్నంగి పేరయ్య వేముల చిన్న రాములు మాజీ ప్రెసిడెంట్ ఉప్పు కొండలు వేముల ఏడుకొండలు మంజుల వెంకటస్వామి గద్దెన బోయిన వెంకటరంగయ్య అన్నయ్య చిన్న వీరయ్య పాల్లపాటి వీర వెంకటేశ్వర్లు ఎలగాల బసవయ్య మరియు కూటమి నాయకులు నివాళులర్పించారు

## గాలాయగూడెం గ్రామంలో పెద్దిశెట్టి నాని పూజారి సీతారామ్ ఆధ్వర్యంలో ధోనీసేన పార్టీ స్థూపం ఆవిష్కరణ



**దెందులూరు సెప్టెంబర్ 3 నవభూమి :** దెందులూరు మండలం గాయగూడెం గ్రామంలోని జనసేన పార్టీ నాయకులు పూజారి సీతారాం, పెద్ది శెట్టి నాణీల ఆధ్వర్యంలో జనసేన పార్టీ స్థూపం ఆవిష్కరణ కార్యక్రమాన్ని దెందులూరు జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతులు ప్రారంభించారు.దెందులూరు జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు కొఠారు లక్ష్మీ ముఖ్య అతిథులుగా విచ్చేసి జండా స్థూపం ఆవిష్కరించారు. కేక కట్ జన్మదిన వేడుకలకు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి నాయకులు. ఏనుగు రామకృష్ణ. మద్దాల ధనంజయ. పూజారి దుర్గారావు. పూజారి అచ్చిబాబు. పూజారి రామ్ తిలక్. కోనప రెడ్డి బాలాజీ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## గోపన్నపాలెంలో దోమలపై ప్రచారం





**దెందులూరు సెప్టెంబర్ 3 నవభూమి:** దోమలతో బహుపరాక్‌గా ఉండాలని దోమ కాటు చాలా ప్రమాదకరమని దోమల నిర్మూల ప్రజలు భాగస్వాముతోనే సాధ్యపడుతుందని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక దెందులూరు మండలం, గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , శ్రీరామవరం గ్రామములో లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడటం వల్ల వర్షపు నీరు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉండటం వల్ల మనకు ఎక్కువగా హానిచేసి డెంగ్యూ దోమ,మలేరియా దోమ మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి ప్రజలు వారాల పైబడి తొట్లలో నీళ్లు నిల్వ ఉంచరాదని డ్రమ్ముల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండరాదని నీటి నిల్వ ప్రాంతాల్లో మూతలు పెట్టుకోవాలని ఇంటి పరిసరాలు వర్షపు నీరు నిలవలేకుండా చూసుకోవాలని వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు కుండ పెంకులు, పగిలిపోయిన ప్లాస్టిక్ వస్తువులు చెత్త బండిలో వెయ్యాలని సూచించారు,. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు, దోమల ప్రజలకు అవగాహన కల్పించారు కరపత్రాలు పంపిణీ చేశారు నీటి నిల్వ ప్రాంతాలలో ఎబేట్ ద్రావణం పిచికారి చేయించారు 50 గృహాలలులో పైరత్రమ్ మందు స్ప్రేయింగ్ చేయించారు ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణాధికారి కేత సత్యనారాయణ హెల్త్ సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం %మీనూ% సుధ, %నూచీవీ% స్వరూప ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగన్నపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**దెందులూరు సెప్టెంబర్ 3 నవభూమి :** రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అవసరమైనవి మేరకు మాత్రమే ఎరువులను రైతులు పంటలకు వాడాలని దెందులూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు, ఉద్యానవన శాఖ అధికారి బి కరణ్ అన్నారు. బుధవారం దెందులూరు మండలం జోగన్నపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు రైతుల తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులుగా అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



### మోడీ ,చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ సమష్టి కృషితోనే

# ఏపీలో వైసీపీకి 11 సీట్లు పరిమితం

- కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి
- మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీలో సుపరిపాలన
- వైసీపీ ప్రభుత్వ హయాంలో కూల్చివేతలు తప్ప ఎలాంటి అభివృద్ధి లేదు
- ఏపీలో మరో 20 ఏళ్లు కూటమి పాలన ఉంటుంది



**అనంతపురం సెప్టెంబర్ 03 నవభూమి బ్యూరో:** నరేంద్ర మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ సమిష్టి నాయకత్వంతోనే ఆంధ్ర ప్రదేశ్ లో వైసిపి 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కూల్చివేతల తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని తెలిపారు. ఈ కూటమి పార్టీల నాయకుల సమిష్టి కృషితో ఆంధ్ర ప్రదేశ్లో ఒక మంచి ప్రభుత్వం ఏర్పడి సమగ్ర అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. మరో 20 ఏళ్లు ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందనే విశ్వాసం ఈ రాష్ట్ర ప్రజలకు ,మా కూటమి పార్టీల కార్యకర్తలకు ఎంతో నమ్మకం ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 2000 ఉన్న పెన్షన్ను 3000 రూపాయలు పెంచడానికి సుమారు 5 ఏళ్ల కాలం తీసుకున్నారన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులు, పరిశ్రమలు లేక ఉపాధి అవకాశాలు లేకుండా రాష్ట్ర ఆర్థిక రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే 3000 ఉన్న పెన్షన్ను ఒకేసారి 4వేలకు పెంచారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పటికీ జగన్ ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసినప్పటికీ ఆంధ్రప్రదేశ్లో సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో దిగ్విజయంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి ఇంటిలో చదువుకునే ప్రతి ఒక్కరికి ఏటా 13 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ 8700 కోట్ల రూపాయలు ఆయా విద్యార్థుల తల్లి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. కూటమి పార్టీల ఐక్యతా,సమన్వయంతో అందరం సమిష్టిగా ముందుకు వెళ్తూ పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదామని కూటమి పార్టీల నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కేశపురం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులను ఫోన్ ద్వారా వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కూటమి పార్టీల సమిష్టి నాయకత్వంతో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా బిజెపి జనసేన టిడిపి సహకారంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా పనిచేసే నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో బిజెపి జనసేనకు సముచిత స్థానం కల్పించామని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో టిడిపి జనసేన, బిజెపి పార్టీలుగా కాకుండా ఒకే కుటుంబ సభ్యులుగా ఒక అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి ఎంతో సమన్వయంతో నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడదామని పిలుపునిచ్చారు. అనంతరం కేశాపురం ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన గుత్తి బాబయ్య ను పాలక వర్గ సభ్యులు కేశప్ప , రామకృష్ణ చేత బ్యాంక్ సీఈఓ ప్రతాప్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి శాలువాతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన సత్యనారాయణ కు కేశపురం సహకార సొసైటీ బ్యాంకు ద్వారా మృతుడు సతీమణి ప్రతిభకు రూ. 2 లక్షల ఆర్థిక ప్రమాద బీమాను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బ్యాంకు సీఈవో ప్రతాపరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ , రాష్ట్ర సాగునీటి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ,కొత్తచెరువు టిడిపి మండల కన్వీనర్లు రామకృష్ణ ,వలిపి శ్రీనివాసులు , టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ , సింగల్ విండో అధ్యక్షులు హరిప్రసాద్ ,చెన్న కృష్ణ , గోపాల్ రెడ్డి , శంకరప్ప, ముమ్మినేని వెంకటరాముడు,ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ముద్దుపాటి లక్ష్మీనారాయణ, సాగునీటి సంఘం అధ్యక్షులు సంజీవ రాయుడు, అశ్వర్థప్ప ,నవీన్ కుమార్, బిజెపి నాయకులు ధర్మతేజ జనసేన మండల కన్వీనర్ జయరాం ,శ్రీనివాసులు, టిడిపి నాయకులు చింతా దామోదర్, పూల గోవర్ధన్ తలారి పెద్దన్న , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత క్రీడాకారులుగా ఎదగాలి

- క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి






**అనంతపురం,సెప్టెంబర్ 3 నవభూమి:** క్రీడాస్ఫూర్తితోఆటలుఆడాలని భవిష్యత్తుకాలం లోభారతక్రీడాకారులుగాఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. సూచించారు.స్థానిక ఆర్ డి టి స్టేడియంలో బుధవారం ఉదయం జరిగిన ఏ సి ఏ అండర్ – 19 క్రికెట్ టోర్నీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆంధ్ర ప్రెసిడెంట్ వర్సెస్ బరోడాజట్లమధ్యనిర్వహించిన మ్యాచ్ కు టాస్ ద్వారా టోర్నీని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రికెట్ టీంల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రీడాకారులనుఉద్దేశించి మాట్లాడుతూ అనంత వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో భవిష్యత్తు భారతదేశ క్రీడాకారులుగా రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి . ఐఏఎస్ పిలుపునిచ్చారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఏసీఏ అండర్– 19 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం తనకుఎంతో సంతోషంగా ఉందన్నారు.అన్ని క్రీడలకు అనంతపూర్ ఆర్ డి టి చాలా గర్వకారణం అని కొనియాడారు. అనంతపురం వేదికగా దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నీని విజయవంతంగా గత ఏడాది నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. క్రీడాకారులకు ఈ టోర్నీ ఎంతో దోహదం చేస్తుందని తమ క్రీడా ప్రతిభ పటావాలతో రాణించడం ద్వారా భవిష్యత్తు క్రీడాకారులుగా ఎదిగేందుకు ఎంతో అవకాశాలు ఉంటాయన్నారు. అండర్ 19 క్రీడా పోటీలు భవిష్యత్తును మలుపు తిప్పే క్రీడా పోటీలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. క్రికెట్ తో తనకు చాలా అనుబంధం ఉందని అంతేగాక తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని తాను కూడా విజయవాడ వేదికగా జరిగిన ఐఏఎస్ క్రికెట్ లీగ్ పోటీలలో తమ జట్టు విజేతగా నిలిచిందన్నారు. క్రీడాకారులకు ఇదో మంచి అవకాశమని ఇందులో బాగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఇలాంటి టోర్నీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.ప్రస్తుత తరుణంలో యువతతో పాటు ఇతరులు కూడా క్రీలా పట్ల ఆసక్తి కలిగి ఉండి ఆయా క్రీడల నైపుణ్యాలను పెంపొందించుకోవాలనిజిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దృఢత్వం పెరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. యువత దురవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానోతోడ్పడతాయన్నారు. క్రీడల నుంచే గెలుపు ఓటముల గురించి యువతకు తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి భీమ లింగారెడ్డి, ఏ సి ఏ జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ అచ్యుతారావు, సెలెక్టర్ లీలా మోహన్ రెడ్డి, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, మాజీ రంజీ ప్లేయర్ సురేష్, మాజీ కార్యదర్శులు రామలింగారెడ్డి, డిఆర్ ప్రసన్న ఎడిసిఎ నెంబర్ టీవీ చంద్రమోహన్ రెడ్డి, విజయ్ కుమార్, మొహమ్మద్ రఫీ, సర్దార్ డిసిసిఐ లెవెల్ టు కోచ్ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు కమలాకర్ నాయుడు ,కోచ్ లు ఆర్ కుమార్ నరేష్ ఆర్ ప్రవీణ్ , ఇనాయకుల్లా మ్యాచ్ అఫీషియల్స్ అన్సర్, ఖాన్ ,సాయిరాం, సుదర్శన్, అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.

### గోపన్నపాలెంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ బాండ్లను

# అందించిన మండల అధ్యక్షుడు మిల్లు బాబు

**దెందులూరు సెప్టెంబర్ 3 నవభూమి:** పేద మధ్య తరగతి ప్రజలకు ఆదుకునేందుకు ఎన్టీఆర్ వైద్య సేవతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున సహాయ సహకారం అందిస్తున్నారని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ కలపాల శ్రీహరి అన్నారు. బుధవారం దెందులూరు మండలం గోపన్నపాలెం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన దెందులూరు మండల పలువురికి అందజేసిన దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు దెందులూరు సొసైటీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ శ్రీ గారపాటి కొండయ్య చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దాల దయానందరాజు, గాలాయ గూడెం బ్యాంక్ అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, గ్రామ టిడిపి అధ్యక్షుల పూజారి శ్రీనివాసరావు, గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు, యూనిట్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ మరియు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## ముప్పవరం గ్రామపంచాయతీలో పారిశుద్ధ పరిరక్షణ పనులు

**గ్రామ అభివముప్పవరం పంచాయతీ కార్యదర్శి ఇంటిమాల సువక్ష**



**దెందులూరు సెప్టెంబర్ మూడు నవభూమి :** ముప్పవరం గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ ముప్పవరం గ్రామ పంచాయతీకి చెల్లించవలసిన ఇంటి పన్నులతో పాటు అన్ని పనులను సక్రమంగా చెల్లించి సహకారం అందించాలని ముప్పవరం గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటిమాల సువక్ష అన్నారు. శుక్రవారం ముప్పవరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలందరూ తప్పనిసరిగా ఇంటి చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని వృద్ధులు చిన్నారులు ఇబ్బందులు పడకుండా తల్లిదండ్రులు పెద్దలు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారి ఆదేశాలతో తుపాను కారణంగా దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ , దోమల మందు పిచికారి చేయించే కార్యక్రమాన్ని నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి ఇంటిమాల సువక్ష తెలిపారు. దోమల పెరగకుండా బ్లీచింగ్ పౌడర్ , మందులు పిచికారి చేయించారు

## టిడిపి నేత గోవర్ధన్ పలువురికి పెళ్ళికానుక అందజేత



**దెందులూరు సెప్టెంబర్ 3 నవభూమి:** సాయం చేయాలని లక్ష్యంతో నిరుపేద కుటుంబాలకు పెళ్ళికానుక అందజేస్తూ నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. శ్రీపర్రు గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు, కొల్లేరు నేత సైదు గోవర్ధన్ నిరుపేద కుటుంబాలకు సహకారం అందిస్తున్నారు. లింగారావుగూడెం గ్రామానికి చెందిన శీలం బిక్షం, మేరీ దంపతుల కుమార్తె నాగలక్ష్మి వివాహం జరుగుతున్న నేపథ్యంలో వారికి 25 వేల రూపాయలు పెళ్లి కానుక సహకారాన్ని అందజేశారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో వారికి తోడుగా అండగా నిలిచేందుకు వచ్చిన సైదు గోవర్ధన్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 15 సంవత్సరాల నుంచి వందల సంఖ్యలో పెళ్ళి కానుక అందజేశారు. శ్రీపర్రు గ్రామం తో పాటు పరిసర కొల్లేరు గ్రామాలలో పేద ప్రజలను గుర్తించి వారికి సాయం చేసేందుకు ముందుకు వస్తున్నారు . తాను అనారోగ్య సమస్యతో ఉన్నా సరే సాయం చేసేందుకు ఏమాత్రం వెనకాడకుండా నలుగురికి ఉపయోగపడుతూ పెళ్లి కానుకను అందిస్తున్న కొల్లేరు నాయకుడు సైదు గోవర్ధన్ ను పలువురు ప్రశంసిస్తున్నారు.

## దూసుకుపోతున్న నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు

**విస్తృతంగా నియోజకవర్గ మొత్తం సేవా కార్యక్రమాలు చేస్తూ జనసేన నాయకులకు అండగా కొఠారు ఆదిశేషులు లక్ష్మీ దంపతులు**



**దెందులూరు సెప్టెంబర్ 3 నవభూమి :** దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు, పెదవేగి ,దెందులూరు ఏలూరు రూరల్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు తోడుగా వారి కష్టనష్టాల్లో అండగా ఉంటూ జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ అటు కూటమి ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూనే విస్తృతంగా పార్టీ కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు పేదలకు సహాయం అందిస్తూ దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతులు దూసుకుపోతున్నారు. నియోజవర్గంలో జనసేన పార్టీ ని పవన్ కళ్యాణ్ ప్రకటించిన నాటినుండి నేటి వరకు జనసేన పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేస్తూ నియోజవర్గ ప్రజల కోసం జనసేన పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను, ఉచిత వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ నిస్వార్థంగా ప్రజలకు సేవను అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూస్తూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నుండి జనసేన పార్టీ బలోపేతానికి త్రికరణ శుద్ధిగా పనిచేస్తూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల మన్ననలను పొందుతున్నారు. గ్రామ గ్రామాన జనసేన పార్టీ స్థూపాలనం ఏర్పాటు చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నారు. జనసేన అధినేత ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోసం నిరంతరం పనిచేస్తూ జనసేన ముఖ్య నాయకులు ఆదిశేషు లక్ష్మీ దంపతులు నియోజకవర్గం లో మంచి పేరు తెచ్చుకున్నారు.



## బాపట్లలో యూరియాకు కొరత లేదు: కలెక్టర్ జె. వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి స్పష్టం చేశారు. అక్రమంగా యూరియాను నిల్వ చేసి, కృత్రిమ కొరత సృష్టించి రైతులను భయభ్రాంతులకు గురిచేసే వారిపై పీడీ యాక్ట్‌తో సహా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ నెలలో జిల్లాకు 6759 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రభుత్వం 6759 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసే దానికి సిద్ధంగా ఉన్నదని కలెక్టర్ వివరించారు. ఈ యూరియాలో 70 శాతం మార్క్‌ఫెడ్ ద్వారా, 30 శాతం ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రైతు సేవా కేంద్రాల వారీగా సాగు విస్తీర్ణం, యూరియా అవసరం, ప్రస్తుత నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి పంపాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ-పంట, భూ రికార్డులు, రైతుల ఆధార్ కార్డు ఆధారంగానే యూరియా పంపిణీ జరుగుతుందని ఆయన వెల్లడించారు. రైతు సేవా కేంద్రంలో అవసరానికి తక్కువ నిల్వలు ఉంటే, సమీపంలోని కేంద్రం నుండి వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ సమయంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు పర్యవేక్షణ తప్పనిసరని, దీనిపై మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ నిరంతర పర్యవేక్షణ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీతో పాటు బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారులందరూ పాల్గొన్నారు. రైతులకు ఎరువులు అందడంలో సమస్యలు తలెత్తితే వెంటనే తెలియజేయడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్ 8247040131 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు



**శ్రీకాకుళం నవభూమి:-** నగరంలోని ఉమారుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో వరసిద్ధి వినాయక స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశా రు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామశర్మ ఆధ్వర్యంలో తమలపాకులతో అర్చన చేశారు. అలాగే పాల కొండ రోడ్‌లోని విజయ గణపతి ఆలయంలో విశేష పూజలు నిర్వ హించారు. నాగావళి నదీ తీరంలో ఉన్న ఉమారుద్ర కోటేశ్వర స్వా మి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఈవో మునగ వలస సుకన్య ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ చైర్మన్‌గా పాండ్రంకి దేవేంద్ర నాయుడుతో పాటు సభ్యులు ప్రమా ణం చేస్తారన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరవు తున్నట్లు ఆమె తెలిపారు. సామూహిక కుంకుమ పూజలు మఠం కంచిలిలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. పలువురు మహిళలు కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన చేపట్టారు. షార్ట్‌ఫిల్మ్ విజేతలకు బహుమతులు బొరివంక శ్రీబాల గణపతి వినాయక చవితి ఉత్స వాల సందర్భంగా నిర్వ హించిన షార్ట్ ఫిల్మ్ పోటీ విజేతలకు మంగళవారం బహు మతులు అందించారు. ఈ పోటీల్లో చిన్నకర్రివానిపాలేనికి చెందిన బన్నీటీమ్ 'బివేర్' ఫిల్మ్ ప్రథమ, ఎంఎస్‌పల్లికి చెందిన 'తప్పెవరిది'కి ద్వితీయ, బొరివంకకు చెందిన 'నాన్న మాట'కు తృతీయ బహుమతులు వచ్చాయి. అలాగే పలువురికి ప్రత్యేక బహుమతులు ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాంప్రసాద్, ఎంఈవోలు ధనుంజయ మజ్జి, ఎస్.రామ కృష్ణ, గెస్ట్ సంస్థ అధ్యక్షుడు బి.శంకరరావు, క్లబ్ అధ్యక్షుడు ఎల్.దీనబంధు తదితరులు పాల్గొన్నారు.


## ఎంబీబీఎస్ సీటు సాధించిన హోంగార్డు కుమారుడు



**శ్రీకాకుళం నవభూమి:-** పాతపట్నం సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు చక్క వాసు దేవరావు కుమారుడు శశిధర్‌నాయుడు ఎంబీబీఎస్ సీటు సాధించడంపై ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆనందం వ్యక్తం చేసి అభినందించారు. ఇటీవల నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి విశాఖలోని ఎన్నారై ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ మేరకు శశిధర్ నాయుడు తల్లిదండ్రులతో మంగళవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ మాట్లాడుతూ హోం గార్డుల కుటుంబాల సంక్షేమం కోసం జిల్లా పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ వెంకట రమణ పాల్గొన్నారు.

## ఆగస్టు ఆదుకుంది

**శ్రీకాకుళం, నవభూమి:-** జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. జూన్, జూలై నెలల్లో లోటు వర్షపాతంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. కానీ ఆగస్టులో మాత్రం వరుణుడు కరుణించాడు. లోటును అధిగమించి భారీ వర్షాలు కురవడంతో ప్రస్తుతం జిల్లాలో జలకళ ఉట్టిపడుతోంది. రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వాతావరణ గణాంకాల ప్రకారం జిల్లాలో జూన్‌లో 116.67 మిల్లీమీటర్ల వర్షపాతం కురవాల్సి ఉంది. కానీ 96.97 మిల్లీమీటర్లు మాత్రమే వర్షపాతం నమోదైంది. జూలైలో 184.41 మిల్లీమీటర్ల వర్షపాతానికిగానూ 157.61 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. ఈ రెండు నెలల్లో లోటు వర్షపాతం కారణంగా చెరువులు ఎండిపోయాయి. భూగర్భ జలాలు కాస్త అడుగంటాయి. వర్షాకాలంలోనూ జిల్లాప్రజలు వేసవితాపాన్ని చవిచూశారు. ఖరీఫ్ సాగు ప్రారంభ దశలో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. వర్షాలు అనుకూలించకపోవడంతో శివారు భూముల్లో ఈ ఏడాది పంటలు పండవేమోనని ఆందోళన చెందారు. కాగా.. బంగాళాఖాతంలో ఏర్పడిన వరుస అల్పపీడనాలతో ఆగస్టులో భారీ వర్షాలు కురిశాయి. పంట పొలాలు చెరువుల్లా మారిపోయాయి. ఎటు చూసినా జలమయం కనిపించింది. ఆగస్టులో గణాంకాల ప్రకారం 181.94 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా... ఏకంగా 229.56 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. లోటు వర్షపాతాన్ని అధిగమించింది. ఈ నెల 1న 13.23 మిల్లీమీటర్లు వర్షపాతం కురవాల్సి ఉండగా... 17.63 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మంగళవారం కూడా జిల్లాఅంతటా భారీ వర్షం కురిసింది. మరో మూడు రోజులపాటుభారీ వర్షాలు కురిసే అవకాశముందని.. ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఈ నెలలో కూడా జిల్లాలో వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశముందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగునీటికి ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు.




### వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలలో

# ప్రజల భద్రత కోసం డ్రోన్లతో నిఘా

**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా వ్యాప్తంగా గణేశుని ఉత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వినాయక విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రత్యేక భద్రతా చర్యలు జిల్లా పోలీస్ అధికారులు చేపడుతున్నారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, డ్రోన్ల సాయంతో ఊరేగింపు మార్గాలు, నిమజ్జన స్థలాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జనాల సమయంలో జనసందోహం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. డ్రోన్ల సాయంతో పై నుంచి చిత్రీకరిస్తూ, జనసమూహాల కదలికలను పరిశీలిస్తూ, ఏదైనా అనుమానాస్పద పరిస్థితి కనబడితే వెంటనే తక్షణ చర్యలు తీసుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ అనుమతితో 2,561 వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారని తెలిపారు. వీటిలో ఎక్కువ శాతం వినాయక విగ్రహాలను వాడరేవు, రామాపురం, సూర్యలంక సముద్ర తీరాలతో పాటు పెనుమూడివారిది, ఎన్ఎస్‌పి కాలువల్లో నిమజ్జనం చేయనున్నారని చెప్పారు. అంతేకాకుండా పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల నుండి కూడా వినాయక విగ్రహాలు నిమజ్జనం కోసం జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా నిమజ్జనాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వినాయకుని ఊరేగింపు, నిమజ్జన సమయాల్లో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా నిమజ్జన ప్రదేశాల్లో గజ ఈతగాళ్లను








నియమించడం జరిగిందని, తగిన లైటింగ్, క్రేన్లను కూడా ఏర్పాటు చేశామని ఎస్పీ వివరించారు. ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, డ్రోన్ల సాయంతో ఊరేగింపు మార్గాలు, నిమజ్జన స్థలాలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు తప్పనిసరిగా పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

### జగనన్న చేసిన సంక్షేమ పథకాలు

# అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించాలి

- మీడియా, సోషల్ మీడియా ను సద్వినియోగం చేసుకోవాలి
- సూపర్ సిక్స్ లేదు సూపర్ సెవెన్ లేదు
- వైసిపి ప్రభుత్వంలో ఏమి చేసాం ప్రస్తుతం ప్రభుత్వం ఏమి చేస్తుందో ప్రజలకు చెప్పాలి
- 2 లక్షల 82,000 కోట్లు డిబి టి ద్వారా ప్రజల ఖాతాల్లోకి వేసాం
- అనుబంధ విభాగాల కమిటీ సభ్యుల సమావేశంలో

**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 03 నవభూమి బ్యూరో:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు , జిల్లా ప్రధాన కార్యదర్శి అనుబంధ విభాగ అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి వైసిపి పార్టీని దేశం మొత్తం గర్వంగా చెప్పుకునేలా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీమంత్రి శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైసిపి పార్టీ పని చేసిందన్నారు. గత ప్రభుత్వంలో జగనన్న అమలు చేసిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించాలని వారిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలతో పాటు నేరుగా మనతో సంబంధాలు లేని వారు కూడా నిత్యజీవితంలో తమ అభిప్రాయాలను పలు సందర్భాలలో వెల్లడిస్తూ ఉంటారు. అలాంటి భావ వ్యక్తీకరణ ప్రజలపై ప్రభావం చూపుతుంది, దాన్ని పటిష్టంగా వినియోగించగలిగితే మనం మరింత బలోపేతం అవుతాం అని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ సామాజిక మధ్యమాల్లో తమ అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. సోషల్ మీడియా ద్వారా కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని వైసిపి నాయకులకు కార్యకర్తలకు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ సూచించారు. వైసిపి ప్రభుత్వంలో ఏం చేశామనేది గుర్తుంచుకొని




,ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్నది ఏమిటిన్న దానిపైన అవగాహన పెంచుకోవాలి. అలాగే మన పార్టీ విధానాలకు అనుగుణంగా వాణిని ప్రజల్లోకి ఎలా తీసుకువెళ్లాలి అనేదానిపై దృష్టి సారించాలి. పటిష్టమైన నాయకత్వంలోని సమర్థుడైన నాయకుడు ఆధ్వర్యంలో నడిచిన పాలనను గుర్తించాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మీడియా, సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకోవాలి తద్వారా ప్రజలకు ఇంకా చేరువ కావాలి. మీకు సామాజిక మధ్యమాల్లో ఏ సమయంలోనైనా ఏ సమస్య వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ కమిటీల కార్యక్రమంలో పాల్గొని కమిటీలు త్వరగా నిర్వహించాలన్నారు.. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు అనుబంధ విభాగాల కమిటీల అధ్యక్షులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అమ్మో.. హైవే!





**రణస్థలం, నవభూమి:-** చిన్న వర్షం పడితే చాలు జాతీయ రహదారిపై వరదనీరు నిలిచిపోతోంది. హైవే నిర్మాణంలో లోపాలు, పూర్తిస్థాయి నిర్వహణ లేకపోవడంతో వర్షాల సమయంలో చాలాచోట్ల రహదారులు జలదిగ్బంధం అవుతున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ట్రాఫిక్ ఇబ్బందులు కూడా ఎదురై.. హైవేపై ప్రయాణించేవారు, సమీపంలోని నివాసితులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకూ 196 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ఉంది. పైడిభీమవరం నుంచి నరసన్నపేట వరకూ ఆరు వరుసలుగా 54 కిలోమీటర్ల రోడ్డు ఉంది. అక్కడ నుంచి ఇచ్ఛాపురం వరకు మాత్రం నాలుగు వరుసలుగా 85 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. మధ్యలో రణస్థలం మండల కేంద్రంలో ఇప్పుడు ఫ్లైఓవర్ నిర్మిస్తున్నారు. హైవేపై 30 వంతెనలు, 80 కిలోమీటర్ల మేర సైడ్ కాలువలు, సర్వీసు రోడ్లు ఉన్నాయి. అయితే, నిర్మాణ సమయంలో సరైన ప్రణాళిక, నిబంధనలు పాటించకపోవడంతో వర్షంపడితే హైవేపై, సర్వీసు రోడ్లపై ఎక్కడికక్కడే నీరు నిలిచిపోతోంది. ఏటా వర్షాకాలంలో ఇబ్బందులు రావడం, అధికారులు హడావుడి చేయడం, తరువాత మరిచిపోవడం పరిపాటిగా మారిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పర్యవేక్షణ కరువు..జాతీయ రహదారుల నిర్వహణ బాధ్యతను టోల్ వసూలు చేసే కాంట్రాక్ట్ సంస్థలు చూడాలి. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. గతుకులు, గుంతలు ఉన్న ప్రాంతంలో మరమ్మతులు చేయాలి. మొక్కల పరిరక్షణ, విద్యుద్దీపాలంకరణ, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడం వంటివి చేయాలి. కానీ, జిల్లాలో మాత్రం తూతూమంత్రంగా పర్యవేక్షణ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. సర్వీసు రోడ్లకు ఇరువైపులా ఉన్న కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం లేదు. దీంతో వరద వెళ్లే మార్గం లేక సర్వీసు రోడ్లపై నీరు నిల్వ ఉండిపోతోంది. ఆ మార్గంలో వాహనాలు ప్రయాణించేటప్పుడు ఆ స్పీడ్‌కు వరద నీరు తుల్లి పక్కనే హైవేపై వెళ్తున్న వాహనాలపై పడుతోంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సమస్య తలెత్తిన చోట తాత్కాలికంగా పనులు చేపట్టి సంబంధిత కాంట్రాక్టు సంస్థలు చేతులు దులుపుకొంటున్నాయనే విమర్శలు ఉన్నాయి. సక్రమంగా లేని కాలువలు..రణస్థలం మండలం పైడిభీమవరం, కోష్ట, పతివాడపాలెం, నెలివాడ కూడళ్లలో ఫ్లైఓవర్ల వద్ద సర్వీసు రోడ్లను సక్రమంగా నిర్మించలేదు. ఇక్కడ కాలువలు కూడా సక్రమంగా లేవు. నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో వర్షపు నీరు పూర్తిగా నిలిచిపోతోంది. లావేరు మండలం సుభద్రాపురం జంక్షన్, ఎచ్చెర్ల మండలం అరిణాం అక్కివలస, చిలకపాలెం, కేశవరావుపేట, నవభారత్ జంక్షన్ వద్ద కూడా అదే పరిస్థితి. నరసన్నపేట మండల కోమర్తి, సింగుపురం జంక్షన్ వద్ద సైతం వరద నీరు పోటెత్తుతోంది. ఇంత జరుగుతున్నా హైవే అధికారులు తాత్కాలిక చర్యలతోనే సరిపెడుతున్నారు. వెలగని విద్యుత్ దీపాలు జాతీయ రహదారికి సంబంధించి 30 వంతెనల వద్ద, గ్రామాలకు వెళ్లే సర్వీసు రోడ్లు వద్ద దాదాపు 900 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ఎల్ఈడీ దీపాలను అమర్చారు. ప్రారంభంలో ఇవి బాగానే వెలిగాయి. తర్వాత నిర్వహణ బాగా లేక వెలగడం లేదు. బుడుమూరు, సుభద్రాపురం, తాళ్లవలస, ఎచ్చెర్ల, శ్రీకాకుళం సింహద్వారం, పెద్దపాడు, సింగుపురం, మడపాం వద్ద పూర్తిస్థాయిలో విద్యుత్ లైట్లు వెలగడం లేదు. చాలాచోట్ల ఈ దీపాలకు సంబంధించి ఏర్పాటుచేసిన ఫ్యూజు బాక్సులు సైతం అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇప్పటికైనా జాతీయ రహదారి విభాగం అధికారులు వంతెనలు, సర్వీసు రోడ్ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుత్ లైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఫిర్యాదు చేశాం..జాతీయ రహదారి నిర్వహణకు సంబంధించి హైవే అధికారులకు ఇప్పటికే ఫిర్యాదు చేశాం. అవసరమైతే కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలిసి రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలుస్తాం.

## సాగులో ఆధునిక పద్ధతులను పాటించాలి: అశోక్



**కవిటి, నవభూమి:-** సాగులో ఆధునిక పద్ధ తులను పాటించడం ద్వారా ప్రయోజనం పొందవచ్చని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బి.అశోక్ అన్నారు. మంగళవారం స్థానిక చికాఫ్ సంస్థ కార్యాలయంలో కొబ్బరి దినోత్సవం సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ స్థాయిలో ఉద్యానవనశాఖ ద్వారా నియమితులైనవారు ఎంతవరకు రైతులకు సాయం చేస్తున్నారో పరిశీలించాలని ఉద్యా నవన శాఖ ఏడీ చిట్టి బాబును ఆదేశించారు. వ్యవసాయాధార పరి శ్రమలను నెల కొల్పి రైతులను వ్యాపారవేత్తలుగా చేయాలన్న ఆలోచన చేస్తుంటే ఆ మరునాడే ఓ పత్రికలో పేదల భూములు లా క్కుంటున్నానని వార్తలు రాయించారన్నారు. రైతు ల సంక్షే మం కోసం పనిచేస్తుంటే కొందరు స్వార్థపరులు ఇలా తయా రయ్యారని ఆగ్రహం వ్యక్తంచే శారు. కొబ్బరి పంటలను కాపా డుకునేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చికాఫ్ చైర్మన్ జోహార్‌ఖాన్, ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పీఏసీఎస్ చైర్మన్ బాసుదేవ్ ప్రదాన్, కవిటి, కంచిలి టీడీపీ మండల అధ్యక్షులు పి.కృష్ణారావు, ఎం.రామారావు, ఉద్యానవన శాఖాధికారి పి.మాధవీలత, రైతులు పాల్గొన్నారు.

## ఇక్కడ అన్నీ సమస్యలే



**టెక్కలి, నవభూమి:-** టెక్కలిలోని జిల్లా కేంద్రాసుపత్రిలో సమస్యలు తిష్ఠ వేశాయి. ప్రధానంగా పూర్తిస్థాయిలో సిబ్బంది లేరు. వైద్యానికి అవసరమైన సామగ్రి, మందుల కొరత వేధిస్తోంది. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మొదలుకొని ఆరోగ్యశాఖ డైరెక్టర్ అట్టాడ సిరి వరకు ఎంతమంది సమీక్షిస్తున్నా.. వైద్యులు, సిబ్బంది తీరు మారడం లేదు. వారు సమయపాలన పాటించకపోవడంతో రోగులకు సక్రమంగా సేవలు అందడం లేదు. ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడు ఈ ఆస్పత్రిని పరిశీలించగా 30మంది వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదనే విషయాన్ని గుర్తించి మందలించారు. అలాగే ఇక్కడ వైద్యులు, సిబ్బంది 32మంది వరకు కొరత ఉంది. స్టాఫ్‌నర్సులు కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఆసుపత్రికి ఇన్‌పేషెంట్లు సుమారు 140మంది, ఔట్‌పేషెంట్లు 600మంది వరకు రోజూ వస్తున్నారు. సరిపడా మందులకు బడ్జెట్ చాలడం లేదు. సర్జికల్‌కు సంబంధించి మూడు కోట్లకు రూ.14.25 లక్షలు, మందులకు సంబంధించి నాలుగు కోట్లకు రూ.79.76లక్షలు విడుదల చేశారు. అవి చాలకపోవడంతో వైద్యులు కొన్నిరకాల మందులను బయట రోగులతో కొనుగోలు చేయిస్తున్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్ల సమయాల్లో అవసరమైన సామగ్రి లేదని ఓ వైద్యుడు ఏకంగా బయటే రోగులచే కొనిపించడం పరిపాటిగా మారింది. మూతపడిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ రేడియాలజిస్ట్ లేకపోవడంతో అల్ట్రాసౌండ్ స్కానింగ్ మూతపడింది. వెంటిలేటర్లు ఉన్నా నిపుణులు లేక వాటిని వినియోగించని పరిస్థితి నెలకొంది. ఆసుపత్రికి తరచూ విద్యుత్ హెచ్చుతగ్గుల సమస్యలతో ఆపరేషన్ థియేటర్‌లో పలు పరికరాలు దెబ్బతింటుండగా ల్యాబ్ పరీక్షలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆసుపత్రిలో లిఫ్ట్ ఎప్పుడు పనిచేస్తుందో, ఎప్పుడు మొరాయిస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని రోగులు వాపోతున్నారు. రోగులు బెడ్ల మీద పరిచే దుప్పట్లు, ఆపరేషన్ థియేటర్‌లోని దుస్తులు తడిపేందుకు దోబీ లేరు. దీంతో శానిటేషన్ సిబ్బందితో తాత్కాలికంగా దోబీ పనులు చేయించాల్సి వస్తోంది. మంచాలపై ఒక్కోసారి దుప్పట్లు ఉండడం లేదని రోగులు వాపోతున్నారు. బెంచ్‌లు, కుర్చీలు సౌకర్యం లేదు. బయోమైక్రోల్యాబ్ నిరుపయోగంగా మారింది. ఈసీజీ టెక్నీషియన్ లేకపోవడంతో ఇతర సిబ్బందితో ఆ పనులు తూతూమంత్రంగా చేయించాల్సి వస్తోంది. ఫ్రీజర్, అంబులెన్స్‌లు లేవు ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ గాడితప్పింది. ఆసుపత్రి వెనుక ప్రాంతంలో మురుగునీటి సమస్య వెంటాడుతోంది. ప్రమాదంలో ఎవరైనా చనిపోయిన వ్యక్తుల మృతదేహాలు ఉంచడానికి ఫ్రీజర్ సౌకర్యం లేదు. దీంతో మూడు కిలోమీటర్ల దూరంలో గల పాత జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కరెంటు లేని గదిలో మృతదేహాలను పడేస్తున్నారు. అంబులెన్స్‌ల సౌకర్యం లేకపోవడంతో రోగులను అత్యవసర పరిస్థితుల్లో తరలించేందుకు అవస్థలు తప్పడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు వస్తున్నారని తెలిస్తే పరిశుభ్రతతో పాటు రోగులు మంచాలపై బెడ్‌షీట్లు వేసి కాలం వెళ్లబుచ్చుతున్నారు. బుధవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సలహా సంఘ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ సమావేశంలోనైనా సమస్యలపై చర్చించి.. సౌకర్యాలు మెరుగుపడేలా, సక్రమంగా సేవలు అందించేలా అధికారులు, పాలకులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ముక్కంటి ఆలయం వద్ద భక్తుడికి గుండెపోటు

**శ్రీకాళహస్తి, నవభూమి:-** ముక్కంటి దర్శనార్థం విచ్చేసిన నరసింహారావు (60) గుండెపోటుతో మృతి చెందారు. కడపకు చెందిన ఈయన కుటుంబ సమేతంగా మంగళవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరాలయం చేరుకున్నారు. అద్దె గది కోసం ఆలయ నాలుగో ప్రవేశ మార్గం వద్ద ఉన్న సీఆర్వో కేంద్రానికి కుటుంబ సభ్యులు వెళ్లారు. సీఆర్వో కార్యాలయం వెలుపల నిలబడి ఉన్న నరసింహారావు ఉన్నట్టుండి కుప్పకూలారు. అంబులెన్సు నిలిపి ఉంచే పరిపాలనా భవనానికి సమీపంలో భక్తుడు గుండెపోటుకు గురయ్యారు. ఆ సమయంలో ఒక్క డ్రైవరూ అందుబాటులో లేరు. మరోవైపు బాధితుడి కుటుంబీకులు ఆర్తనాదాలు పెట్టారు. ఆ సమయంలో ముక్కంటి ఆలయ నైవేద్యం తయారీ పోటులో పనిచేసే అర్చకుడు రాఖీశర్మ అటుగా వెళుతూ స్పందించారు. నరసింహారావును ఆలయ అంబులెన్సులో ఎక్కించుకుని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే నరసింహారావు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అంబులెన్సు డ్రైవర్లు అందుబాటులో లేకపోవడంపై మృతుడి బంధువులతో పాటు ఈఘటన చూసిన భక్తులంతా ఆవేదన చెందారు.